


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

24 మార్చి ,2025 సోమవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


ఎంసిపిఐయు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్,

# రాజగురుల వర్ధంతి




**మిర్యాలగూడ నవభూమి, మార్చి 23:-** ఎంసిపిఐయు, ఐఎఫ్టియు, ఐఎఫ్డిడబ్లు,ఎఐసీటీయు, ఎఐఎఫ్డిఎస్ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సభ వస్కుల భరత్, రామంజి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి, ఏఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ భగత్ సింగ్ భౌతికంగా కన్నుమూసి శతాబ్దం సమీపిస్తున్న ఆయన త్యాగం వెదజల్లిన పరిమళాలు ఈ దేశాన్ని నడుపుతూనే ఉన్నాయన్నారు. బ్రిటిష్ పాలన స్థానంలో భారతీయుల ధనవంతులు పాలన పేద శ్రామిక వర్గ ప్రజలను మభ్యపెట్టడానికి ధనవంతులకు సేవ చేయడంలో మన పాలకులు తృప్తి చెందుతున్నారు పరాయి పాలన స్థానంలో సొంత పాలన గొప్ప విషయమే కానీ గడిచిన కాలంలో ప్రజల జీవితాలు బంగపడ్డాయి పరాయి వాడి పీడనే కాదు సొంత దేశ పీడకుల విముక్తి కూడా జరగాలని భగత్ సింగ్ కోరుకున్నారు అందుకే ఆయన ఆలోచన మిగతా నాయకుల కన్నా భిన్నం భగత్ సింగ్ జయంతులు వర్ధంతిలు జరపాలంటే ప్రభుత్వాలకు పెద్దగా పట్టవు భగత్ సింగ్ అతి చిన్న వయసులో చూపిన దూరదృష్టం తెగువ భిన్నమైన ఆలోచన నాటు ప్రధాన స్రవంతి రాజకీయాలను బలంగా ప్రభావితం చేసిందన్నారు. భగత్ సింగ్ సమూల మార్పు వాది ఆయన ఆశయ సాధనకు దేశాన్ని కొత్త ఆలోచనలోకి నెట్టడానికి తన ప్రాణాన్నే ఆయుధంగా వాడినారని అన్నారు. ఆయన ఆలోచనలో పరి పక్వత కోసం తీవ్రంగా అధ్యయనం చేసినారని భగత్ సింగ్ పై బ్రిటిష్ పాలకొల్లు మోపిన దేశద్రోహ కేసును నేటికీ పాలకులు నచ్చని వాళ్లపై మోపుతూనే ఉన్నారని పొద్దున్నే లేస్తే పక్క దేశంపై కులస్తులపై పక్క మతస్తునిపై పక్క భాష వారిపై ద్వేషం నింపే పనిలో ప్రజలను నిమగ్నం చేసినారని అన్నారు. నేడు దేశంలో కార్పొరేట్ శక్తులు రుణాలు ఏగ్గోడుతున్న వనరులు కనిపించకుండా చేయడానికి ఇదంతా అనేది తెలుస్తూనే ఉంది ఇప్పుడు మతం పేరా గతం పేర ఉన్మాదంతో ప్రజలను మభ్యపెట్టే పనిలో ఉన్నారు మన పాలకులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఆశయ సాధన కోసం సోషలిస్టు విప్లవమే దేశానికి సమూల మార్పునకు అవసరమన్నారు. కార్యక్రమంలో మల్లేష్ రమణ సందీప్, గురువయ్య, వీరన్న, మురళి, హరీష్, ఇమ్మానియేల్, లక్ష్మణ్, శేఖర్, పుల్లయ్య, యాదగిరి పాల్గొన్నారు

జనయేత్రి ఫౌండేషన్‌చే ముస్లింలకు

# రంజాన్ కిట్లు పంపిణీ




రుణమాఫీ చేయకుండా రైతులను

# మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం




**గరిడేపల్లి నవభూమి** రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాట తప్పిన ఏ ప్రభుత్వం ముందల పడలేదు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, బ్యాంకులలో రైతులు ఎంత మొత్తం ఋణం తీసుకున్నా కాంగ్రెస్ రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చి వారి చేత ఓట్లు వేయించుకొని ఎన్నికల్లో గెలిచి, అర కొరగా రుణమాఫీ చేసి మాట తప్పడం క్షమించరానిదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ రోజు గరిడేపల్లి మండల కేంద్రం లో జరిగిన సిపిఐ మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాక్షత్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మంత్రులు కూడా, అనేక సభలలో, రెండు లక్షల రూపాయల పైన ఋణం తీసుకున్న వారు పై, పైసలు కట్టిన మరు క్షణమే వారి అకౌంట్ లలో రుణమాఫీ సొమ్ము జమ చేస్తామని చెప్పి, నేడు రెండు లక్షల పైన తీసుకున్న వారి రుణాలు మాఫీ చేయమని చెప్పటం ఎంత వరకు సమంజసం అని అన్నారు. ఆ స్థాయిలో వున్న వారు వారు ఇచ్చిన మాటకు కట్టుబడకుండా, మాట మార్చితే ఎవరిని నమ్మాలో తెలియక రైతులు తల పట్టుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన మాటను నెరవేర్చకుంటే భవిష్యత్ లో రైతుల ఆగ్రహానికి గురిఅయి తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం– రైతు ఏడ్చిన రాజ్యం బాగుబడిన దాఖలాలు చరిత్ర లో ఎక్కడా లేదని, ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ ని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, ప్రతాన్ని సైదులు, పోకల ఆంజనేయులు %ాాౖఖీ% మండల అధ్యక్ష కార్యదర్శులు పంగ సైదులు, మెండే లింగరాజు తదితరులు పాల్గొన్నారు.




మతోన్మాద, సామ్రాజ్యవాద శక్తులకు

వ్యతిరేకంగా పోరాటమే

భగత్ సింగ్‌కి ఇచ్చే నిజమైన నివాళి

## తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### రాష్ట్ర ఆర్గనైజింగ్ మాజీ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు



**కోదాడ మార్చి23(నవభూమి ప్రతినిధి)** ఈనెల 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ మాజీ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని సమావేశంలో తీర్మానం చేయడం జరిగినది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భయ్యా నారాయణ, రాష్ట్ర వాణిజ్య సెల్ ప్రధాన కార్యదర్శి కోడె వాసు, నల్లగొండ పార్లమెంట్ కార్యదర్శి కొల్లు నరసయ్య, గుండు నాగేశ్వరావు, చాపల శ్రీనివాసరావు, చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు సాతులూరు గురవయ్య, కోదాడ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల శోభన్ బాబు, నడిగూడెం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పలక నాగేశ్వరావు, చిలుకూరు మండల ఉపాధ్యక్షులు కొల్లు సత్యనారాయణ, అనంతగిరి మండల పార్టీ నాయకులు కొత్త నరేష్ రెడ్డి, సీనియర్ నాయకులు సజ్జ రామ్మోహన్ రావు, ఏటుకూరు సురేష్, బాబా, షేక్ హబీబ్, రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## జాతీయ సేవా పథకం




**గరిడేపల్లి నవభూమి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజూర్నగర్ కు చెందిన విభాగం ఆధ్వర్యంలో ఈరోజు రాయినిగూడెంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది 23. 3.2025 న ప్రారంభమైన ఈ క్యాంపు ఏడు రోజులపాటు కొనసాగుతూ 29. 3. 2025 న ముగుస్తుంది ఈరోజు మొదటిరోజు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ .రామారావు గారు మాట్లాడుతూ సామాజిక సేవ దృక్పథంను ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని అవి మన విద్యార్థి భవిష్యత్తుకు పునాది వేస్తుందని కొనియాడారు ,అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన గెజిటెడ్ హెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ రాయినిగూడెం నాగమణి మేడం మాట్లాడుతూ సేవ చేయడం సమాజంలో పౌరులుగా మనందరి బాధ్యత, ఇలాంటి అవకాశాలు విద్యార్థి దశలోనే అలవాటు చేసుకోవాలని మీ వంతు పాత్రగా ఈ గ్రామంలో పరిశుభ్రత, ఆరోగ్యం, పారిశుధ్యం పలు అంశాలపై అవగాహన కల్పించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు.బి.నాగార్జున, ఎస్. బాలరాజు, కళాశాల జువాలజీ అధ్యాపకులు డాక్టర్ నాగేష్,. సైదా నాయక్ %ఙ% ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొనడం జరిగింది.



### జనయేత్రి ఫౌండేషన్‌చే ముస్లింలకు

# రంజాన్ కిట్లు పంపిణీ




**మిర్యాలగూడ నవభూమి, మార్చి 23:-** ముస్లింలంతా రంజాన్ ఉపవాస దీక్షలను భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆకాంక్షించారు. ఫౌండేషన్ సేవలు అన్ని వర్గాల ప్రజలకు చేరువవుతున్నందుకు గర్వంగా, ఆనందంగా ఉందన్నారు. మిర్యాలగూడ పట్టణంలో జనయేత్రీ ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో ముస్లిం సోదరులకు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆదివారం 120 నిరుపేద కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. కుల మతాలకతీతంగా ఉభయ రాష్ట్రాలలో ఉన్న జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ సృష్టించిన కల్లోలం నుంచి లక్షలాది కుటుంబాలు ఇంకనూ కొలుకోలేదని అన్నారు. నిరుపేద ముస్లింలకు రంజాన్ పవిత్ర మాసంలో శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలన్నారు.నిబద్ధతకు నిలువెత్తు దర్పణం, నిబద్ధత, అంకిత భావంతో సేవలందించడంలో డాక్టర్ మునీర్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారని జనయేత్రీ ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పల్లె కిషోర్ కుమార్ తెలిపారు. మరొక ముఖ్యఅతిథి ముస్లిం మతపెద్ద ముఫ్తి ఇమ్రాన్ మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో వందలాది కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను, మందులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు పరీక్షా సామాగ్రిని , నిరుపేదలకు తన వంతుగా మందుల పంపిణీ కూడా చేశారన్నారు. కులమతాలకతీతంగా కార్తీక మాసంలో దీక్షలో ఉన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాలు, నిరుపేద బ్రాహ్మణులు, క్రైస్తవులు, సిక్కులకు నిత్యావసర సరుకులు, అందజేశారని చెప్పారు. ఆపదలో ఉన్న అభాగ్యులకు అపద్భాందవుడయ్యారన్నారు. సరస్వతీ పుత్రులకు తన వంతుగా ఆర్ధిక సహకారం అందజేస్తూ విద్యా వ్యాప్తికి, ప్రతి నెల మిర్యాలగూడ పరిసర ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పట్టణములోని ప్రముఖ వైద్యులచే సామాన్యులకు అందుబాటులో వైద్యాన్ని అందజేయడానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ నిరాశ్రయులకు నిస్సహాయులకు నిర్భాగ్యులకు ఎంతో కొంత సహాయ సహకారాలు అందిస్తూ మానవ జన్మకు సార్ధక చేసుకోవాలన్నారు. నల్గొండ జిల్లా కార్యదర్శి తాజ్ బాబా, నల్గొండ జిల్లా కాబోయే మహిళా అధ్యక్షురాలు జరీనా, కాబోయే నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరోజు యాదగిరి గారు , అమీర్ అలీ , షాహిర్ రఫీ సీతారాం అభిరేండ్ల సందీప్, ఫహీం రషీద్, రుబీనా రుహీన, జరిన ,సన, మేఘన షంషు, సుబ్రహ్మణ్యం, సాదిక్, రోహిద్, సూర్యాపేట జిల్లాకు కాబోయే వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ అలీ పాల్గొన్నారు.

### మతోన్మాద, సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటమే

# భగత్ సింగ్‌కి ఇచ్చే నిజమైన నివాళి

- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్




**మిర్యాలగూడ మార్చి 23:-** మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటమే భగత్ సింగ్ కి ఇచ్చే నిజమైన నివాళి అని , యువత ప్రపంచాన్ని అధ్యయనం చేయాలి లేకపోతే పిడివాదం వైపుకు వెళ్తారని వారు తెలిపారు.ఈ సందర్భంగా భగత్ సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు స్వతంత్ర ఉత్సవంలో భగత్ సింగ్ బ్రిటిష్ వారితో పోరాటం చేస్తూనే మతోన్మాదం మీద పోరాటం చేశారని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. సామ్రాజ్యవాదులను, మతోన్మాదులను దేశం నుంచి తరిమికొట్టాలని భగత్ సింగ్ అప్పుడే పిలుపునిచ్చారని ఆయన అన్నారు. నేను నాస్తికుని ఎలా అయ్యాను అనే బుక్కులు ఆయన మతోన్మాదం గురించి వివరించిన బుక్కులు నేటి యువకులు అందరూ చదవాలని సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. నేటి యువత భగత్ సింగ్ ఇచ్చే నిజమైన నివాళి ఏమిటంటే మతోన్మాద శక్తులను ఈ దేశం నుంచి తరిమికొట్టి లౌకిక శక్తుల్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవటమేనని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు. నేటి యువత బాగా అధ్యయనం చేయడం ద్వారానే సమాజాన్ని మార్చే అవకాశం ఉందని, లేదంటే ఈ పిడివాదం వైపు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని అందుకే యువత బాగా అధ్యయనం చేయాలని ఆయన సందర్భంగా యువతకు సూచించారు. ఆర్ఎస్ఎస్ బిజెపి భావజాలు నేటి యువతను ఛాందస భావాల వైపు తీసుకెళ్తుందని, శాస్త్రీయ దృక్పథంతో శాస్త్రీయ భావాలతో యువత ముందుకు రావాలని సైన్స్ని విశ్వాసంలో తీసుకోవాలని ఆయన వివరించారు. మూఢనమ్మకాలు, మత విశ్వాసాలు, చాందస భావాలవైపు యువతను తీసుకెళ్తూ మధ్యయుగం కాలం నాటిక భారతదేశంలో తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. అందుకే యువత బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలం వ్యతిరేకంగా ఉద్యమించాలని, మతోన్మాద శక్తులను దేశం నుంచి తరిమి కొట్టాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షకార్యదర్శులు వదుద్, పల్లా బిక్షం, ఐద్వ జిల్లా నాయకురాలు పాదురి గోవర్ధన, ఎస్ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, నాయకులు రవన్న, నాగరాజు, శ్రీను, రవి, మోహన్, రంగా పాల్గొన్నారు

## ఘనంగా 1999-2000 పూర్వ విద్యార్థుల ఆత్మీయ రజతోత్సవం

**భూదాన్ పోచంపల్లి నవభూమి:** ఆదివారం అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని బాటసింగారం గ్రామానికి చెందిన జడ్పిహెచ్ఎస్ ఎస్ ఎస్ సి 1999-2000 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ, అపూర్వ రజతోత్సవ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువు చెప్పిన గురువులందరినీ శాలవాలతో ఘనంగా సన్మానించి. అనంతరం కేక్ కటింగ్ చేసి తాము గడిపిన చిన్ననాటి మధుర జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు.మాట పాట, ఆటలతో ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీ విజయ రెడ్డి స రంగయ్య సార్ శ్రీ నరసింహారావు హేమలత.



## ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలు



**గరిడేపల్లి నవభూమి** ఈరోజు ఎంఎస్ భవన్ గరిడేపల్లిలో భగత్ సింగ్ 93వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్కె కె యాకు మాట్లాడుతూ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి హర్షించదగ్గదని అన్నారు నా నెత్తురు కోనేరులో నవ లోకంలో వికసించును అని భగత్ సింగ్ అన్నారు భగత్ సింగ్ కి క్షమాభిక్షపెట్టిన తిరస్కరించి ముద్దాడుతూ బ్రిటిష్ వాళ్ల నుంచి మన దేశానికి స్వతంత్రం రావటమే నా ముఖ్య ఉద్దేశం అని అన్నారు క్షమాభిక్ష కోసం కొంతమంది దొంగ దేశభక్తులు ఉత్తరాలు పెట్టుకొని తైరవిల్లు చేసుకున్న భగత్ సింగ్ ఈ దేశంలో మతోన్మాదులు సామ్రాజ్యవాదులు అవకాశవాదులకు అవకాశం లేకుండా చేయాలని నిప్పులు చేరిన నిలువెత్తు నిదర్శనం భగత్ సింగ్ అని అన్నారు తెల్లదొరలు నన్ను చంపవచ్చు కానీ నా ఆలోచనలు చంపలేరు నా శరీరాన్ని నలిపివేలరు గాని నా ఆత్మను నలిపివేయలేరని అన్నారు అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యానికి నిలువెత్తు నిదర్శనం భగత్ సింగ్ అని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య అంబటి బిక్షం బి శ్రీనివాస్ ఏనాల సోమయ్య రాయిరాల శ్రీనివాస్ మీసాల మట్టయ్య పఠాన్ మై బెల్లి మండల సైదులు నందిపాటి మట్టయ్య ఏనాల బిక్షమయ్య ఆకుల అరవిందు కామల్ల కిరణ్ మల్ల వెంకన్న చిలకపత్తి అరవింద్ సతీషు గుండెపు మట్టయ్య తదితరులు పాల్గొన్నారు

## యువకుడు అదృశ్యం



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 23:-** మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామానికి చెందిన బానోతు రాజేష్ వయస్సు 21 సంవత్సరాలు అను అతను తన ఇంటి నుండి అతని అమ్మమ్మ ఇల్లు అయినా మైసమ్మకుంట తండాకు వెళుతున్నానని నవంబర్ 15, 2024న ఇంట్లో చెప్పి వెళ్లి అప్పటినుండి ఇంటికి తిరిగి రాలేదనే విషయంలో రాజేష్ తండ్రి అయిన బానోతు శ్రీను ఇచ్చిన ఫిర్యాదు పై నవంబర్ 18, 2024న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ లక్ష్మయ్య ఆదివారం తెలిపారు. ఇప్పటికీ అతని ఆచూకీ తెలియ రాలేదన్నారు. అతని ఆచూకీ తెలిసినవారు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ ఫోన్ నెంబర్ 8712670179, మిర్యాలగూడ రూరల్ సీఐ ఫోన్ నెంబర్ 8712670151 కు గాని తెలియజేయాలన్నారు.

## గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

**చౌటుప్పల్ నవభూమి, :** ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి ఆరోపించారు. వాజపేయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం చౌటుప్పల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి వాజపేయి చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సమావేశంలో బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రామనగోని శంకర్, కిసాన్ మోర్చ జిల్లా మాజీ అధ్యక్షుడు ముత్యాల భూపాల్‌రెడ్డి, బీజేపీ పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు కడారి కల్పన, కె.అశోక్, నాయకులు సురేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, వనం ధనుంజయ్య, ఆలె చిరంజీవి, వెంకటేశ్, పురుషోత్తం పాల్గొన్నారు.



# శ్రీ మహేశ్వరి పద్య కావ్యం పుస్తకావిష్కరణ

◆ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జాతీయ సాహితీ పరిషత్ అధ్యక్షులు కసిరెడ్డి వెంకటరెడ్డి



**భూదాన్ పోచంపల్లి నవభూమి** పద్య కావ్యాలు తెలుగు భాషకు పట్టుకొమ్మలని భారత జాతీయ సాహితి పరిషత్ అధ్యక్షులు కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని గౌస్కొండ గ్రామంలో ఆదివారం గ్రామవాసి డాక్టర్ పాండాల మహేశ్వర్ రచించిన తెలుగు భాష యశోభూషణం ,శ్రీ మహేశ్వరి పద్య కావ్యాల పుస్తకావిష్కరణ నేతాజీ యుజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలుగు భాష పై మక్కువ ప్రేమతో ఎంతోమంది కవులు తమ సాహిత్యాన్ని పదం పెడుతూ తెలుగు భాష ప్రయోగం అత్యున్నత స్థాయికి తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. డాక్టరేట్ మహేశ్వర రచించిన తెలుగు భాష యశోభూషణం పై ఆయన చేసిన అధ్యయనం భాష పై ఆయనకున్న మక్కువ చూపిస్తుందని వారు తెలిపారు. ఆధునిక యుగంలో ఇంగ్లీష్ పదాల బారిన పడకుండా తెలుగును భాషను కాపాడుకోవడంలో తెలుగు వారందరం కృషి చేసే విధంగా తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు యాదాద్రి జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ జాతీయ సాహిత్య పరిషత్ కన్వీనర్ పెసర లింగారెడ్డి, ఎస్ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తూర్పు మల్లారెడ్డి, యాదాద్రి జిల్లా జిరసం అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, తెలంగాణ జానపదం కళ ల అధ్యక్షులు బండి రాజుల శంకర్ ,తెలుగు ప్రొఫెసర్ రావిరాల స్వామి, గ్రామ మాజీ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ నాంపల్లి రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

### హత్య కేసులో ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తునికి జీవిత ఖైదు

# శిక్ష పడేలా చేసినందుకు..

◆ సిఐ గోపగాని గురువయ్య గౌడ్‌కి సైబరాబాద్ సిపి గారి నుండి ప్రశంసా పత్రం

**సైబరాబాద్ నవభూమి** ఒక హత్య కేసులో నిందితునికి జీవిత కారాగార శిక్ష విధించడంలో కీలక పాత్ర పోషించి ప్రతిభ చూపించిన గురువయ్య గౌడ్ సిఐ ట్రాఫిక్ అడ్మిన్ కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు, 2023 సంవత్సరంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దామర్లపల్లి లో జరిగిన ఒక హత్య కేసులో అప్పట్లో సిఐ గా పనిచేసిన సమయంలో ఇన్వెస్టిగేషన్ చేసి ఛార్జ్ షీట్ కోర్ట్ లో దాఖలు చేయగా నిందితునికి జీవిత ఖైదు శిక్ష పడింది, ప్రస్తుతం గురువయ్య గౌడ్ ట్రాఫిక్ అడ్మిన్ ఇన్స్పెక్టర్ గా సైబరాబాద్ కమీషనరేట్ లో విధులు నిర్వహిస్తున్నాడు.రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దామర్లపల్లి గ్రామంలో అప్పట్లో జరిగిన ఒక హత్య కేసులో ఐపీసీ సెక్షన్ 302, సెక్షన్ కింద కేసు నమోదు చేసుకుని ఇంటరాగేషన్ చేపట్టి హత్యకు గల సాక్ష్యా దారాలను న్యాయస్థానంలో ప్రవేశపెట్టడం వల్ల అట్టి హత్య కేసులో నిందితునికి జీవిత కారాగార శిక్ష విధించిన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించిన రివార్డు మేళాలో సిఐ గురువయ్య గౌడ్ కు ఈ ప్రశంస పత్రం సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అందజేశారు, పోలీస్ శాఖలో తన కర్తవ్యాన్ని బాధ్యతను సక్రమంగా నిర్వర్తించినందుకు పోలీస్ అధికారులు సి ఐ సేవలను ప్రశంసిస్తూ ప్రశంస పత్రాన్ని అందజేశారు,



### యాద్గర్ పల్లి జడ్పీ హైస్కూల్

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మిర్యాలగూడ నవభూమి మార్చి 23:-** మిర్యాలగూడ మండలం యాద్గర్ పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ 2003- 2004 సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు 21 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అందరూ కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరుపుకున్నరు. ముఖ్య అతిథులుగా ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి, ఉపాధ్యాయులు నాగార్జున రెడ్డి, భవాని, బాలు నాయక్ అందరూ వచ్చి ఆత్మీయ సమ్మేళనంలో తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం నిర్వాహకులు రాంకుమార్, గీత, రామకృష్ణ శ్రీనువాసు, జ్యోతి, రెహనా, శివకుమార్, వెంకన్న, సురేష్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రస్తుతం చేస్తున్న వృత్తి, కుటుంబం, పిల్లల విద్య ఉద్యోగాలు ఆర్థిక పరిస్థితి తదితర అంశాలపై అందరూ చర్చించుకున్నారు. ఆటపాటలతో అలరించారు. అనంతరం ఒకరికి ఒకరు తమ తమ సెల్ ఫోన్ నెంబర్లు అందించారు.



## అధికారులు సమయ పాలన పాటించాలి



**యాదగిరిగుట్ట నవభూమి, :** అధికారులు సమయ పాలన పాటించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ధరణితో నెలకొన్న భూ సమస్యల పరిష్కార విషయంలో సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా కేవలం పేపర్‌వర్క్‌పై ప్రతిపాదనలు పంపితే వారిపై చర్యలు తప్పవన్నారు. రెవెన్యూ వ్యవస్థలో అవకతవకలు జరుగకుండా పటిష్టం చేయడానికి జిల్లావ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నానని, ప్రధానంగా కోర్టు కేసుల రిజిస్టర్లు సక్రమంగా ఉన్నాయా? లేదా? అని వాటిని పరిశీలించినట్లు తెలిపారు. అధికారులు సమయ పాలన పాటించాలని, క్రమం తప్పకుండా అందరూ సకాలంలో హాజరుకావాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.వేసవిలో నీటి సమస్యను అరికట్టడానికి గ్రామాలవారీగా ఎంపీడీవో, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఏఈలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు ఎక్కడ నీటిసమస్య రాలేదన్నారు.

## సార్ చెప్పినా వినరా?



**బొమ్మలరామారం, నవభూమి, :** అసలే ఎండా కాలం.. ఆపై నీటి సమస్య.. దీంతో బొమ్మలరామారం మండలంలోని యావపూర్‌తండావాసులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరించాలని ఆదేశాలివ్వగా.. నేటికీ సమస్య తీరలేదు. వివరాల్లోకి వెళితే.. గత నెల 20న కలెక్టర్ హనుమంతరావు 'పల్లెబాట' కార్యక్రమంలో భాగంగా బొమ్మలరామారం మండలంలోని యావపూర్ తండాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆరోజు వరకు గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను అప్పటికప్పుడు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పలు శాఖల అధికారులు సమస్యల పరిష్కారం కోసం అదేరోజు హడాహుడి చేసి వదిలేశారు. నేడు(ఆదివారం) కలెక్టర్ గ్రామానికి రానుండడంతో పరిష్కారానికి నోచని సమస్యలను గ్రామస్థులు తిరిగి ఆయన దృష్టికి తీసుకెళ్లనున్నారు.పరిష్కారానికి నోచని లోవోల్టేజీ సమస్య యావపూర్ తండావాసులు లోవోల్టేజీ సమస్యతో నెలల తరబడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను ఎన్నోసార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదన్న ఆరోపణలున్నాయి. గతనెలలో కలెక్టర్ పర్యటన సందర్భంలో సమస్య పరిష్కారమవుతుందని గ్రామస్థులు ఆశించారు. పర్యటనలో భాగంగా కలెక్టర్ అదేరోజు సాయంత్రం వరకు ట్రాన్స్‌ఫార్మర్ బిగించి సమస్య పరిష్కరించాలని ట్రాన్స్‌కో జిల్లా అధికారిని ఆదేశించారు. కానీ విద్యుత్‌శాఖ అధికారులు అప్పటికప్పుడు సమస్య పరిష్కరించే విధంగా హడావుడిచేస్తూ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు తెచ్చిపెట్టారు. కానీ ఇప్పటివరకు ట్రాన్స్‌ఫార్మర్‌కి కనెక్షన్ ఇవ్వలేదు. స్థంభాలకు విద్యుత్ వైరు తీయలేదు. ఈ విషయంపై గ్రామస్థులు మండల విద్యుత్‌శాఖ అధికారిని అడిగితే తమ దగ్గర బడ్జెట్ లేదని విద్యుత్ వైర్‌ను తెచ్చుకోవాలని, విద్యుత్ శాఖ ఏఈ అంటున్నారని గ్రామస్థులు తెలుపుతున్నారు.నీటి కోసం తంటాలు తప్పడంలేదు తండాలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. ఈ విషయాన్ని తండావాసు లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే మిషన్ భగీరథ ద్వారా గ్రామానికి సరిపడా నీటిని అందించాలని, అవసరమైతే ఓహెచ్‌ఎసఆర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని ఆయన ఆదేశించారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి ఆస్తిపన్ను కీలకం

◆ **వసూలు వేగవంతం చేయాలి:సబ్ కలెక్టర్ అమిత్**





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 23:-** మునిసిపాలిటీకి ఆస్తిపన్ను కీలకమైన ఆదాయ వనరు, రోడ్డు నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, నీటి సరఫరా, ప్రజా భద్రత వంటి ముఖ్యమైన సేవలకు నిధులు సమకూరుస్తుందని మిర్యాలగూడ పట్టణం అభివృద్ధికి తోడ్పడుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ఆదివారం రాత్రి స్థానిక మున్సిపాలిటీ మీటింగ్ హాలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెల్లింపులో జాప్యం నగర అభివృద్ధిని ప్రభావితం చేస్తుందన్నారు.మిర్యాలగూడ మున్సిపాలిటీ, పట్టణ పరిధిలోని ఇంకా ఆస్తి పన్ను చెల్లించని ఆస్తి యజమానులందరు అతి త్వరితంగా ఇంటి, ఆస్తి పన్నును చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఆలస్యంగా చెల్లింపులు చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిమానాలు, చట్టపర చర్యలు ఆస్తి జప్తుకు దారితీయవచ్చన్నారు. ప్రజలకు తెలపాలన్నారు. చెల్లించడంలో విఫలమైతే భారీ జరిమానాలు.చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చాలా కాలంగా చెల్లించాల్సిన పన్నులు ఉన్న ఆస్తులు జప్తును ఎదుర్కోవలసి రావచ్చు,అనేక పద్ధతుల ద్వారా చెల్లింపు వివరాల కోసం మున్సిపల్ కార్యాలయాన్ని లేదా మీ సంబంధిత వార్డ్ ఆఫీసర్ ను సంప్రదించి పిఒఎస్ మిషన్ ద్వారా ఆస్తి పన్ను చెల్లించుకోవచ్చని ఆయన అన్నారు.అధికారిక వెబ్‌సైట్ కి లాగిన్ అయి మీ ఇంటి నెంబర్ ద్వారా మీ ఆస్తి పన్ను ను చెల్లించుకోవచ్చన్నారు.మీ-సేవ కేంద్రంను సంప్రందించాలన్నారు.అనవసర ఇబ్బందులను నివారించి బకాయిలను ఇప్పుడే చెల్లించాలన్నారు. సమావేశంలో మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్, డిఇఇ బి. వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి, సిబ్బంది ఉన్నారు.

## జర్నలిస్టుల రక్షణకు

# ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలి

◆ **జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీకి 50 కోట్లకు అదనంగా కేటాయించాలి**

◆ **టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య**



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 23:-** ఉద్యోగులకు మాదిరిగా జర్నలిస్టులకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో నిజాలను నిర్భయంగా వెలికి తీస్తున్న జర్నలిస్టులపై బెదిరింపులు దాడులు అధికమయ్యాయని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వాన్నిదేనన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. అక్రిడేషన్ల గడువు తీరిపోయినప్పటికీ ఇప్పటికే మూడు పర్యాయాలు వాయిదా వేస్తూ గడువు పెంచడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం చొరవ చూపి వెంటనే అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఢిల్లీ మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాలలో మాదిరిగా ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు. కేరళ, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలో రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పదివేల కు తగ్గకుండా జర్నలిస్టుల చివరి మజిలీ సాఫీగా సాగేందుకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. మహిళా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రభుత్వం మీడియా యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకువచ్చి రాత్రివేళ ఇంటికి క్షేమంగా చేరుకునేందుకు ప్రైవేట్ రవాణా సౌకర్యం కల్పించా లన్నారు. గత ప్రభుత్వం ప్రెస్ అకాడమీకి 100 కోట్లు కేటాయిస్తానని చెప్పినప్పటికీ అందులో సగం కూడా కేటాయించలేదని, ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీకి 50 కోట్లు జమ చేయాల న్నారు. జర్నలిస్టులకు సాంకేతిక శిక్షణా తరగతులు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులు కూడా పత్రికా విలువలను పెంచేందుకు స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుండ మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మనోజ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెపురి వెంకన్న, జిల్లా అధ్యక్షుడు అయూబ్, గౌరవ అధ్యక్షుడు ఖాజా హమీదుద్దీన్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, గద్దల జయరాజ్, కందుల రాంప్రసాద్, పాలకూరి నాగరాజు, నాగేందర్, ఉప్పతల మహేష్, సురేష్ పాల్గొన్నారు.

# 'వాట్స్‌ప్‌లో ప్రశ్నాపత్రం' ఎవరికోసం..?

**నల్లగొండ, నవభూమి, :** పదో తరగతి తెలుగు-1 ప్రశ్నప త్రం వాట్సప్ గ్రూపుల్లో ప్రత్యక్షమైన ఘటనపై ప్రభుత్వం విచారణ నిర్వహిస్తోంది. ప్రశ్నపత్రం నకిరేకల్ ఎస్సీ గురుకుల విద్యాలయం పరీక్షా కేంద్రం నుంచే లీక్ అయిందని నిర్ధారణకు వచ్చిన విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రశ్నాపత్రం ఫొటో తీశారని భావించిన విద్యార్థినిని డీబార్ చేశారు. ఆ పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ సుధారాణిని సస్పెండ్ చేయగా, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని విధుల నుంచి తొలగించారు. మొత్తం ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. నకిరేకల్ సర్కిల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తుండగా, విద్య, రెవెన్యూ, పోలీసుశాఖల ద్వారా సంయుక్త విచారణ కొనసాగుతోంది. వాట్స్‌పలో ప్రశ్నాపత్రం వెలువడటాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ఒకవైపు వదంతు లు వ్యాప్తి చేయవద్దని హెచ్చరిస్తూ, మరోవైపు ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఆదేశించగా, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి విచారణకు ఆదేశించారు. మరోవైపు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఆమె ఎస్పీ శరత్‌చంద్రపవార్‌తో కలిసి పలు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. విద్య, రెవెన్యూ, పోలీస్ అధికారుల నుంచి ప్రాథమిక సమాచారం సేకరించారు.